# మా పంతులు

ఆయాళ్ళ పొద్దున నేను సాళ్లెకే పో వద్దనుకున్న, పంతులు జెప్పిన గుణింతం కాకుర్తం. నా కింకా కంఠపాఠం రానేలేదు. నేను పొయ్యేటప్పటికె మా పెబ్బ నరసింహచారి శ్రీ చుక్కల పట్టి సదువుకం మొదలువెట్టి ఉంటడు. ఇగ ఇప్పుడెంత ఉర్కి ఉర్కి ఎగపోసుకుంట బోయినా, నా పేరు చుక్కల్లనే జేర్తది. నా కెట్లా బెత్తం దెబ్బలు దప్పవు. ఈ దిక్కుమాలిన సాళ్ళెకు వోయి, ఆ ఏక్ సౌ గ్యారా గాణి తోన చెడిదెబ్బలు దిని, గోడకుర్సి గూసుండి కోదండానికి యాళ్లాడ వడ్కం కన్న మెల్లెగ ఇల్లుదాటి, వాయిళ్ళ దాపు నుండి మామిడిపంప్ల పడి ఊరబాయి కాడిక్కె వోయింది నయం. ఆడిక్కె బోతి నంపే ఇర్గ బూసిన చింతలన్నీ ఎక్కొచ్చు. రొండు చేతులా చింతపువ్వు. చిగురు దిని, ఇంగా కీసలు నింపుకోవచ్చు. లకుముకిపిట్ట తీర్గ మోటచిమ్మల కాణ్ణుండి కాన్‌చిడి గొట్టి ఈత లాడొచ్చు. అయినంక సిగురు దీస్క పోయి వష్ఠం నాంచారమ్మ కిస్తె నాకు గోలీలకు పైస ఇస్న వొస్తవి, అని అనుకున్నడు.

ఇట్లని అనుకుంట ఉండంగనె యాడికెళ్లో బండ్లు దరిమిన సప్పుడు ఒక్కడు కొమ్మూదిన సప్పుడు, ఇనొచ్చింది. అరె ఇదేందని ఇక్కడక్కడ పారజూసెటాల్లకు, పెండ్లి మెరిమెణ తీర్గ బండ్లబారు గానొచ్చింది. బండెనుక బండి, బండెనుక బండి ఇరువైఅయిదు బండ్లున్నవి. ఈ బండ్లకు మంచి అర్సమైన ఎడ్లను గట్టిన్రు. ముందటి జత ఎల్ల మా ఎంకన్న లచ్చన్నగూడ ఉన్నట్లు పొలిపెర గండ్ల వడ్డది. ముందల సింగారిచ్చిన అద్దాల బండ్లు, బుర్కు బండ్లు, ఆవెన్క

పెద్దబండ్లున్నై. అన్నిటి కన్న ఎనక్కజల్లబండ్లు, ఒడ్డెరబండ్లుండవి. వీరడూ ఎల్లడు తప్పెట్లు గొట్టుకుంట పక్కలపోంటి నడుస్తుంటె బీసు బాజోళ్ళు బండెక్కి కూసున్నరు. ఈ సింగారమంత జూస్తె సంక్రాత్రి దసరనాటి తీర్గ గాకుండ కొత్తగ గండ్లవడ్డది.

ఇదేందో సూతా మని ఎనక్కు మళ్ళి హనుమంతుడు గంతేసినట్లు రచ్చకట్ట అర్గు అవుతల ఉన్న రాగిచెట్టు కాడిక్కి రమ్మ మంట వాలిన. ఆట్లా వాలి చూసే వరకు అక్కడ అంతా తెల్లటోపు లోళ్ళు గుడ్డి కొంగల తీర్గ గూసున్నరు. నా కెందుకో అక్కడుండ బుద్ధిగాలె. ఇసోంటోళ్ళు వచ్చినప్పుడల్లా యాదన్న ఉపద్రం ఊరికి వచ్చిపడ్త దని మా అవ్వ చెప్పింది. ఎందుకంటె ఆరేండ్లనాడు గిసొంటేళ్ళే ఎవరో వచ్చి రచ్చకాడ గుంపైన మర్నాటి నుండే మా నాయనలిద్దరు పెద్దేర్లువడి కుండ ఏరు కాడిక్కిగూడ వచ్చిన్రంట. గప్పటి నుండి మా చిన్నాయిన్నేమొ బాలు పెంచిండంట. ఇంగ మా నాయి నేమొ తెల్లటోపి పెట్టుకున్నడంట. అయినంక మా యమ్మ ఎంత గొట్టుకోని మొత్తుకున్న గూడ ఇనకుండ ఓట్ల ఎన్నుకాలల్ల నిలవడ్డ డంట. "ఈ తాకట్లు, జగుడాలు మీకెందుకుండి అయిర్ని బయిర్ని బయిర్ని బత్తల జేసుకుంట దిరుక్కం" అని అడ్గితె మా బాపు మా అమ్మతోన "నేను గెలిస్తె నీ పైనిండ సింత పండోలె బంగారం బెడ్త. దీరాన దీరులు నా ముంగల కోన్ కిస్క గాళ్లై పడి ఉంటరు, ఇగజూడు నా తడాకా ! నీ యన్నలు అవ్వల్ దువ్వం సాబ్ లందరు నా ముంగల సిపాయి సన్న లనుకో, నా కేసే పూలదండలు- ఆన్యా?ఇన్యా? గట్టిపిండిల గూడ నీవు గులాపువ్వలే ఇసిరిచ్చి పోసుకోవచ్చు"

అని అస్కారం పుస్కారం అన్ని జెప్పి. ఆ యింత మా అమ్మ మెళ్ళ పట్టెడ మా చిల్క చేతుల ముర్గుల కాణ్ణుంచి ఒఱ్సుకపోయి, ప్యాట్ల షరాబ్ బాలకిష్టయ్య దుకాండ్ల అమ్మి. ఆ పైకం ఊరిమీద పడి మంది రెక్కల కష్టంమీద నాగపడ్గెల తీర్గ, బదినికల తీర్గ, బత్కె బడాయి బచ్చన్నలకు పెట్టి, వోట్లల్ల ఓడిపోయిండంట. ఇల్లేమొ జలగడ్గి నట్లు జేసి గిట్లయిం డంట''

"గిప్పు డేమొ మళ్ళా ఓట్ల దండొచ్చిన ట్లొచ్చిన్రు. రాత్రిపూటకు మా కోళ్ళన్నిటి పనిపట్టి తుప్పాడ దుఃఖాలరో? ఏందో, అయ్యో! గీ పైరాపు లోళ్ళను, ఈ కట్టెతుమ్మ మొద్దులను, ఎలగొడ్లను, నల్లద్దాలను, వొంక టోపులోళ్ళను, కద్దరుగాళ్ళను, ఇసప్పునాగన్నలను జూసే బదులు బడికి పోయిందే నయం" అని అనుకొని జింకపిల్ల తీర్గ బారెదేసి గంతులు వెట్టుకుంట బడి ముంగలికిపోయిన. అట్ల పోకడ పోకడ నే మా పంతులు బెత్తానికి పెట్టిన ఎండిపొన్న ఈవలి దిక్కు మొకంజేసి ఆలస్యం గొచ్చిన నన్ను జూసి రంగా! అని ఉరిమి నట్లనిపిచ్చింది. ఇం గేం జేతు? ఎన్కకు బోరాదు; ముందుకు వోరాదు, తటపటాయించుకుంట ఆణ్ణే నిలవడ్డ మొండి దైర్నం జేసుకొని, ముందటి బంకులు రొండు మెల్లెక్కిన. నా ఎదురుగ అన్ని నెత్తులు కట్టెగ మినుములు అరవోసినట్లు గండ్లవడ్తుండవి డిండిగం ల బట్టలు గుక్కినట్లు జల్లగంపల కోళ్ళను గమ్మినట్లు పోరగాండ్లు అరలు వట్టకుండ ఉన్నరు. ఎన్నడు లేంది డడ్డి తలుపు గూడ దెరిసిన్రు. ఇంత కుత్తెంగ పొగడపూలు కూర్చినట్లు గూసున్న గని. సీమ సిటుకుమన్న సప్పుడులేదు. యాసపీటల కిఱ్ఱు కఱ్ఱులేదు. శ్రీ చుక్కలు పక్కన పోవడిలేదు. పల్కలకు తట్టివెట్టుకుంట మని పందిరిమల్లె పక్క గోలెం కాడ జేరిన ఆడిపిల్లల కిస కిసలు లేవు. బడి అంత

పల్కలపూజ నాడు మా రంగయ్య దించిన చిత్తారిపల్క తీర్గ గండ్లవడ్డది.

ఇంతట్లనే, దినాం మా మీద కోపాన గాలికి జానెడు దూరం ఎగిరే మా పంతులు జుట్టు కొనెక్క పోగు కాన్రాకుండ ఎట్టి శమ్ల గట్టి సల్లకోటు దొడుక్కొని మా పంతులే నా కెదురు బదురై నిలవడ్డడు. వోయమ్మో ! ఇంగేముంది? ఈ పంతులియ్యాళ్ళ నాతోలు దీసి దప్పెట గడ్తడు. నా కండ్లు బైర్లుగమ్మినవి. గండకత్తెర్ల సొప్పుదం టోలె జిక్కిన కుడ్తిలవడ్డ ఎల్కతీర్గ తండ్లాడుకుంట రొండు కండ్లు మూసుకోని, ఆ బెత్తెం ఈపు మీదనో, సేయి మీదనో దెల్వక ఎందుకన్న మంచి దని కుడిసేయి ముందలికి జాపి, ఈపు వొంచి నిలవడ్డ. అయినగని యాడ నా మీద దెబ్బ పడలేదు. ఛెడికి బదులు పంతులు సేయి దాకి "ఏం రా రంగా ! పో ! పోయి కూసో !" అన్న కుత్కె ఇనొచ్చింది. నా శెవులల్ల నాకే నమ్మకం గుదరక కండ్లు దెర్సి సూచి బిర బిర పిల్లల సాళ్లు దాటుకుంట సోటు కోసం జూసుకుంట లోపలికి వోయిన. బెంచీలన్ని నిండిపోయినయి. ఎన్క కావలిఎంకయ్య దెచ్చి ఏసిన సాపమీద సకిలం ముకిలం బెట్టుకొని కుదురుగ గూసున్న. బుగులువట్టిన దగ దగ్గినంక సుట్టు పారజూసె ట్యాళ్ళకు ఈయాళ్ళ దినాం తీర్గ మా బళ్ళ నా జతగాళ్ళే కాదు. ఊళ్లోళ్లు శనా మంది ఉన్నరు. నా పక్కల్నె దీక్షితులు, కట్టె తిమ్మారెడ్డి. పూజారి రాములు, రాఘవకవులు, కోమటి ఎంకయ్య, గంగారాం, బాలయ్య, అంద రొచ్చి కూసున్నరు. ఇదంత నాకేం దెలుస్తలేదు. పిల్లలు బొల్లెరుసు రాస్తున్నరు, ఇంటి పాఠం యాది జేస్కొని పిల్లలు పెద్ద బాలశిక్షలు సేతులవట్టుకున్నరు. ఏండ్ల

లెక్కపోంటి పిల్ల లందరు కా గుణింతం, ఎక్కాలు చిన్నెరుసు, పెద్దెరుసు, రాసులు, నక్షత్రాలు. లోపల లోపల ఎవరి బారి వడ్తదో ? అని కంఠపాఠం జేసుకుం టుండరు. ఇంతట్ల మా పంతులు వేమన్న శతకం దెర్సి "అనువుగాని చోట అధికుల మనరాదు" అనే పద్యం గొంతెత్తి మూడుకోసులు ఇనవడే టట్లు సద్వెటో డల్లా సగం జదివి, సురచ్చినాలు పంచెకొంగుకు తుడ్సుకొని బద్రంగ అద్దాల పెట్టెల ముడ్సిపెట్టి నడుంగుల కొచ్చి నిలవడి. మా అందర్ని తేరి పారజూసిండు. "ఇంగ జూడుండి నాయినా ! మీరు ఇన్నాళ్ళ నా మాట పట్టిచ్చుకోకుండ పెడసెవిన పెట్టినుర్రి. చెప్పి నట్లిని సక్కన సదువుకుంటె ఈ యాళ్ళ మీకు బతుకుదెరువు దొరికేది గదా ! సిన్న సన్నోళ్ళంత అలీబ్బేలు నేర్సుకుంటె పట్నంబోయి హవల్దారు పీట్ జవాను సిరస్తదారు గా వా లను' కుంటిరి. మీస మున్న కాపు కర్ణా లందరు "ఆఁ! పరాయోణి కింద గులాం గిరీ చేసే సదువు మన కెందుకు! ఈ పైసలు దండుగ పెట్టే బదులు ఇంగో ఎకురం పొలం గొనుక్కొని ఈ దొరోళ్ళ కా లిడ్సి నలుగుట్ల నెత్తి రుమాలు దియ్యకుండ బతుకొచ్చు" అని అనుకొంటిరి. వచ్చే దినాలు మీకు దెల్వకపాయె. నాకు దెల్వకపాయె. తెల్ల వన్ని పాలు, నల్ల వన్ని నీళ్లని నమ్మి నోళ్ళం. గంగగోవుల తీర్గ మసిల్నం. గని ఈ మాయ మచ్చులు దెల్వకపాయె, తడిబట్టలతోటి గొంతులు గోసే కాలం. మన ఏలు తోటే మన కండ్లు వొడ్సె కాలం. ఎన్న డన్న కన్నమా? ఇన్నమా? అట్ల ఎర్క ఉంటే, లోతులు దెల్సుకొని నడువక పోదుమా ? ఈడ్నె సాళ్లె కొచ్చిన మిమ్ములను పొలం బోయి పిడ్కలేర్క రమ్మని, కల్లం కాడ్కి బోయి బంతులు గట్టిచ్చు మని, దసరా నాడు సింగిణీలు బట్క

లెక్కపోంటి పిల్లలందరు కా గుణింతం, ఎక్కాలు, చిన్నేరుసు పెద్దెరుసు, రాసులు, నక్షత్రాలు, లోపల లోపల ఎవరి బారిపడ్తదో అని కంఠపాఠం జేసుకుం టుండరు. ఇంతట్లనే మా పంతులు వేమన్న శతకం దెర్సి "అనువుగాని చోట అధికుల మనరాదు." అనే పద్యం సదువ వట్టిండు. గొంతెత్తి మూడుకోసులు ఇనవడేటట్లు సద్వెటోడల్లా సగం జదివి, సురచ్చినాలు పంచెకొంగుకు తుడ్సుకొని బద్రంగ అద్దాలపెట్టెల మక్సిపెట్టి సడుంగుల కొచ్చి నిలవడి, మా అందర్ని తేరి పారజూసి "ఇగజూడుండి నాయినా మీరు ఇన్నాళ్లు నా మాట పట్టిచ్చుకోకుండ పెడసెవిని పెట్టిను. చెప్పిన ట్లిని సక్కన సదువుకుంటె ఈ యాళ్ల మీకు బతుకుదెరువు దొరికేది గదా! సిన్నసన్నోళ్లంత అలీబ్బేలు నేర్సుకుంటె పట్నంబోయి హావల్దారు పీట్ జవాను సిరస్తదారు గావాలనుకుంటురి. మీస ముస్న కాపు కర్ణాలందరు 'అ! పరాయోణి కింద గులాం గిరీ జేసే సదువు మన కెందుకు? ఈ పైసలు దండుగ పెట్టే బదులు ఇంగో ఎకురం పొలం గొనుక్కొని ఈ దొరోళ్ళ కొలిడ్సి నలుగుట్ల నెత్తి రూమాలు దియ్యకుండ బతుకొచ్చు, అనుకుంటిరి. వచ్చేదినాలు మీకు దెల్వకపోయె. నాకు దెల్వకపాయె. తెల్లవన్ని పాలు నల్లవన్ని నీళ్లని నమ్మినోళ్లం. గంగగోవుల తీర్గ మసిల్నం గని ఈమాయ మచ్చులు దెల్వక పాయె. తడిబట్టలతోడి గొంతులు గోసేకాలం, మన ఏలుతోటే మన కండ్లు పొడ్సేకాలం ఎన్నడన్న కన్నమా? ఇన్నమా? అట్ల ఎఱుక ఉంటె లోతులు దెల్సుకోని నడువక పోదుమా? ఈణ్ణె సాళ్లెకొచ్చిన మి మ్ములను పొలం బోయి పిడక్క లేరక్క రమ్మని, కల్లం, కాడిక్కబోయి బంతులు గట్టిచ్చుమని దసరాలకు సింగిణీలు బట్కపోయి మోతేబరి రైతులిండ్లల్ల సంభావనలు వట్టమని పంపె టోణ్ణా?

ఇవన్నీ ఇన్ని దొరికిన నౌకరి కంత కొటసీమ లోలె, జోరీగ లోలె ఎగవడక పోదుమా ? సన్న పంచెలు గట్టి సంగా లల్ల దిర్గక పోదుమా ? అంతా మనోళ్ళే, ఉర్కి ఉర్కి పసులగాస్కుం ఎందుకు ? పునాది గట్టి గుండాలె. పిల్లలకు భారత భాగవతాలు దండాన్వయము తోటి సరిగ్గ రావాలె. అంతె కొద్ది కింది నుండి పిడికి ఎగమొకం గడ్డెటోళ్ళది. ఎడమ నుండి కుడికి రాసె దోళ్ళ రాజ్యం బోయింది. యా ఊరైతేంది ? యా పల్లైతేంది ? మనోడు గద్దెక్కిండు. మన ఇల్లు సక్కవడ్తది. మన పేరు నిలుస్తది. అని అనుకున్నం. గని, రాణివాసం వొచ్చి మూలవాసం పీకిం దన్న కత కండ్ల వడ్త దనుకోలెదు. ఇప్పుడేమి జెప్పి ఏం లాభం ? ఊ రందరికి శెకునాలు వల్కిన బల్లి పోయి కుడితి కుండల వడ్డట్లు; అవురిస్తె పేగులు లెక్కవెట్టే మీ అయ్యలకే ఈ మత్త దెల్వక పాయె. కానక కంపలవ డ్డట్లు మిడ్కుతుండిరు. ఇగ నే నెంత ? నా సూపెంత ? నా తెలివెంత ? అవునో కాదో ? గిన్నాళ్ళసంది పిల్లలకు అక్షిరం తెలివి జెప్తి గదా! అసుంటిది ఈ యాళ్ళ ఈ బడికి నేను పనికి రాకుంట, వోయిన. నా ఊరుకు, నా పిల్లలకు నా మాట యాస మాలైంది. నాకు అంగ్రేజ్ సన్నదు గావల్సి వొచ్చింది. నా తెలుగు అచ్చమైంది గాదు. వచ్చాడు, సచ్చాడు, రాండిరాయి దగిలి బోర్ల వడుండి అనే దోజి బాస అచ్చమైంది. 'బాస బిస దప్పితె పట్టు తంగెళ్ళు. అన్నరంట. ఈ యాళ్ళ ఈ పంచాయితీ మానుభావుడు నా కడుపుగొట్టి, కంచంల అన్నం దీసిం డని కసిగాదు ఏడ్పు అంత కంటె గాదు. ఈ అన్నం నా కంటె కడుపుగాలి బక్కసిక్కిన గొడ్డుకే దక్కుతె నాకు సంబురమే. ఎట్లైయితే ఏంది ? తో

వోడు సదువుకున్నోడైతే సరే. లేకపోతే ఈ కూటికోసం తన కొంప తన ఊరు ఇడ్సి నెత్తిన బట్టేసుకోని పొట్ట చేతవట్టు కొస్తాడయ్యా! కాని ఈ మనూరు గంటె తాను నేతిల పొట్లతనని, తనోడు తనఊరు మంచి చెడ్డా అంతా మర్సి, నీవు పనికి రావు, ఈ బడి అప్‌గిరేడ్ జేసిన్రు. బాలశిష పాఠానికి ఈ ఊరి మణిషి పనికిరాడు. ఏరవతలోడు గావాలె, అని చెప్పిండు. వుండు వుట్టిచ్చిండు. ఏరుతాళ్లు పుట్టించిండు. నన్ను దింపిండు. మీ రంతా ఇంకా కసురుగాయలు. నా మాటలు ఇని తామసాలు వెంచుకోకుండి. మానసంసపుకోకుండి. మీరెవ్వరికీ తీసిపోకుండి. మీ తెలుగు మాటఅచ్చపు మాట. మురిప్యాల మూట, మల్లెపూతోట, సింగారాలగుర్గి ఇంపు సొంపులఊట. మరి మీ పెద్దిర్కం మీకు తెలువాల్నంటె ఇంకోళ్ళ ముందు నెత్తి ఎత్తుకోని తిరుగాల్నంటె మీ లోపల శాగ ఉండాలె. మీరు కష్టపడి బాగా సదువుకోవాలె. తులువ చాష్టలు మానాలె తిని పొడుపాము లోలె నిద్రవోకుండి. పైనిండ కండ్లు పెట్టుకోండి. లేకుంటే మీచేతుల రొట్టె గద్దలు దన్నుక పోతవి. ఎవ్వరికి నెత్తివొంచకుండి. మీ పొద్దు కంటె పెత్తెడు పెర్గి కండ్లవడుండి. సమానంగా బతుకుండి పదిలం" అని అన్నడు. ఇంగ ఏందో చెప్పాలె అని అనుకున్నడో ఏమోగని గొంతు వడ్డట్లు నోట్లెకెల్లి పెకిలి బయటికి రాలేదు. ఇంత సేపు కదుల్లం మెదుల్లం లేకుండ మచ్చుజల్లినట్లు జూస్తు నోర్లెళ్ళల్ల ఒక్కసారి మెసిలిన్రు. సూస్తుండగనె నోటు చిన్నగై సరిపోనట్లనిపించ్చింది. ఏందో పెద్ద మాస గురిసె ముంగల మబ్బు గమ్మినట్లైంది. పంతులు ఇంగో మాట వల్లకుండ నోట్లమాట నోట్లనే మింగుకుంట బంకులు దాటి నడ్సిండు. పోరగాండ్లం మాకేం చెల్వలేదు. తోయలేదు. ఎన్కముందు జూడకుండ ఒక్కమ్మడిగ పంతులూ అని అనుకుంట కడ్ప దాటి ఎంట ఉర్కినం.